ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

చిత్తూరు

జిల్లా వార్తలు

గురువారం 26 డిసెంబరు 2024



యాదమరి మండలంలో గుంతల మయంగా వుండిన గొల్లపల్లె- కొత్తూరు రహదారి మారిందిలా



2024 వెలుగు నీడలు

తొలిసగం గతుకులు

మలిసగం అతుకులు



పెద్దపంజాణి మండలం బట్టందొడ్డి వద్ద

అధికారంలో ఉన్న ఏ పార్టీకి అయినా కనీసం ఎన్నికలకు ముందైనా ప్రజలంటే కాస్త భయం ఉంటుంది. పట్టించుకుంటున్నాం.. అని చెప్పుకోవడానికైనా కొన్ని పనులు చేస్తారు. ప్రజల తీవ్ర అవస్థలు గుర్తించి.. కాస్తయినా సరిదిద్దేందుకు పూనుకుంటారు. తను పట్టిన కుందేటికి కాళ్లే అవసరం లేదని నమ్మే నాయకులు తప్ప ఇంత మొండిగా ఉండరు. అందుకు ఫలితం ఎలా ఉంటుందో 2024 చాచికొట్టి మరీ ప్రకటించింది. జగన్ ప్రభుత్వం అయిదేళ్ల గతుకుల పాలన 2024 తొలిసగంలోనూ యథాతథంగా కొనసాగింది. అందుకు నిలువెత్తు సాక్ష్యం జిల్లాలోని రోడ్లు. చారెడు మట్టి వేయలేదు. కొత్తవి నిర్మించలేదు. వానలు వరదలొచ్చి దెబ్బతిన్నా పట్టించుకోలేదు. అందుకే.. అధికారంలోకి వచ్చీరాగానే కూటమి ప్రభుత్వం రోడ్ల బాగుకు పూనుకున్నది. ముందుగా అతుకులు వేసి గతుకులు పూడ్చే పని మొదలైంది. జిల్లా రోడ్ల తీరుతెన్నుల వెలుగునీడల సమాహారం....

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

గతుకులు మిగిల్చిన జగన్

తొలిసగం: వైసీపీ అధికారాన్ని కోల్పోయే నాటికి జిల్లావ్యాప్తంగా ప్రధాన రహదారులు, గ్రామీణ రహదారులు అనే తేడా లేకుండా అన్నీ అధ్వానంగా మారాయి.2436 కిలోమీటర్ల ఆర్అండ్‌బీ రహదారుల్లో 1709 కిలోమీటర్ల మేర ఛిద్రమైపోయాయి.2021 చివర్లో నివర్ తుఫాను వల్ల జిల్లాలో 539 కిలోమీటర్ల ఆర్అండ్‌బీ రోడ్లు, 321 కిలోమీటర్ల పంచాయతీ రాజ్ రోడ్లు దెబ్బతిన్నాయి.శాశ్వత మరమ్మతులకు రూ.534 కోట్లు అవసరమని అధికారులు ఎన్నిసార్లు ప్రతిపాదనలు పంపినా ఫలితం లేకుండా పోయింది.ఒక్కమాటలో చెప్పాలంటే ఐదేళ్ల పాలనలో ఒక్క కిలోమీటరు కొత్త రహదారి వేయలేదు. రహదారుల అభివృద్ధికి ఒక్క పైసా విడుదల చేయలేదు.

అతుకులేస్తున్న కూటమి

మలిసగం: అప్పుల కుప్పగా మారిన ఆంధ్రప్రదేశ్ పాలనా బాధ్యతలు స్వీకరించిన కూటమి ప్రభుత్వం తొలి చూపు రోడ్లమీదే పడింది.జిల్లాలో 1709 కిలోమీటర్లలో రహదారులు ఛిద్రమయ్యాయని గుర్తించింది.వాటిని మరమ్మతు చేయడానికి తొలి విడతలో రూ.6.72 కోట్లు, రెండో విడతలో రూ.15.21 కోట్లను మంజూరు చేసింది. నవంబరు 2వ తేదీన పనులు ప్రారంభించారు.అలాగే ఆగస్టు 23వ తేదీన జిల్లావ్యాప్తంగా గ్రామ సభల్ని నిర్వహించి మరో 1407 పనుల్ని గుర్తించారు. వీటిలో ఏడు నియోజకవర్గాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.78.78 కోట్లను కేటాయించి 1356 పనుల్ని చేస్తున్నారు.ఎక్కడికక్కడ పనులు చకచకా జరుగుతుండడంతో రహదారుల విషయంలో మార్పు స్పష్టంగా కన్పిస్తోంది.





గంగవరం మండలం మామడుగు వద్ద గతుకుల రోడ్డు





పెద్దపంజాణి మండలం పెద్దవెలగటూరు వద్ద



జోడిచింతల సబ్‌స్టేషన్ వద్ద ఒకప్పటి చిత్తూరు- గుడియాత్తం రోడ్డు



రూ.5.90 కోట్లతో అభివృద్ధి చేస్తున్న అదే ప్రాంతం

● మారుతున్న గుడియాత్తం రహదారి రూపు

అంతరాష్ట్ర రహదారి అయిన చిత్తూరు- గుడియాత్తం మార్గం వైసీపీ హయాంలో కనీస మరమ్మతులు చేయకపోవడంతో దారుణంగా మారింది. నిత్యం వాహనదారులు ప్రమాదాలకు గురయ్యేవారు. గుంతల్లో పడి వాహనాలు పాడయ్యేవి. ఓ పాల ట్యాంకర్ గుంతలో ఇరుక్కుంటే పొక్లయినర్‌ను రప్పించి బయటకు తీయాల్సి వచ్చింది.ఆర్అండ్‌బీ అధికారులు, ప్రజాప్రతినిధులు సుమారు ఆరుసార్లు ప్రతిపాదనలు పంపించినా.. ప్రభుత్వం నుంచి స్పందన లేదు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే మురళీమోహన్ ఈ రోడ్డు సమస్య గురించి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ సుమిత్ కుమార్ ఈ రహదారి అభివృద్ధి కోసం రూ.5.90 కోట్ల ఉపాధిహామీ నిధుల్ని కేటాయించారు.పనులు వేగంగా జరుగుతున్నాయి.

2014-19 మధ్య రూ.కోట్లతో అభివృద్ధి

2014-19 మధ్య కాలంలో చంద్రబాబు ప్రభుత్వం అప్పటి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని చాలా రహదారుల్ని అభివృద్ధి చేసింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చిత్తూరు- తిరుపతి, చిత్తూరు- పలమనేరు, చిత్తూరు- పీలేరు, తిరుపతి- మదనపల్లె, తిరుపతి- నాయుడుపేట వంటి అనేక రహదారుల విస్తరణ పనుల్ని మంజూరు చేసింది.కొన్ని పూర్తవగా మరికొన్ని పురోగతిలో ఉన్నాయి. వీటన్నింటికీ రూ.వేల కోట్లు ఖర్చయ్యాయి. అలాగే జిల్లాలోని 1509 కిలోమీటర్ల ఆర్అండ్‌బీ రహదారుల్ని రూ.639 కోట్లతో అభివృద్ధి చేసింది.చిత్తూరు, పీలేరు, తిరుపతి, మదనపల్లె ప్రాంతాల్లో సుమారు 7 ఆర్వోబీలను నిర్మించింది.రైలు వస్తే రోడ్డుపై ప్రయాణించేవారు ఆగకుండా వెళ్లిపోయే పరిస్థితిని కల్పించింది.



శరవేగంగా సాగుతున్న చిత్తూరు- గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారి పనులు

హ్యాపీ క్రిస్మస్



పుంగనూరు మండలం మార్లపల్లె చర్చిలో అలంకరణ

కరుణకు ప్రతిరూపమైన ఏసుక్రీస్తు జన్మదిన సంబరాలు జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం వరకు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.మత గురువులు క్రీస్తు సందేశాన్ని విన్పించి ఆయన బాటలో నడవాలని ఉద్బోధించారు.





చిత్తూరు టౌన్ చర్చిలో దీపాల వెలిగింపు - మార్లపల్లె చర్చిలో కేక్ కటింగ్



నగరి చర్చిలో ప్రార్థనలు

రాచూరు బీట్‌లో
ఒంటరి ఏనుగు

అటవీ ప్రాంతంలోకి మళ్ళించేందుకు యత్నం



యాదమరి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): యాదమరి మండల పరిధిలోని రాచూరు అటవీ ప్రాంతంలో ఒంటరి మగ ఏనుగు సంచరిస్తోంది. బుధవారం సాయంత్రం రాచూరు అటవీ బీట్ పెరగాండ్లపల్లి సమీప ప్రాంతంలోకి ఏనుగు రాగా ఎక్కడ తమ పొలాలపై దాడి చేస్తుందో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ఒంటరి గజరాజును తమిళనాడు అటవీ ప్రాంతానికి తరిమేందుకు అటవీ శాఖ అధికారులు, ట్రాకర్లు ప్రయత్నిస్తున్నారు. ఏనుగు సంచరిస్తున్న నేపథ్యంలో రాత్రివేళ అటవీ సమీప ప్రాంతాల్లోకి ఒంటరిగా ఎవరూ వెళ్లొద్దంటూ డీఆర్వో ఆనంద్ రెడ్డి, ఫారెస్టు బీట్ ఆఫీసర్ ఢిల్లీ రాణి హెచ్చరించారు.

శ్రీనివాసులు (ఫైల్ ఫొటో)



అర్ధరాత్రి దాకా సెల్‌ఫోన్ చూస్తావా?

తల్లి మందలించిందని డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య



కోనేటిలో శ్రీనివాసులుకోసం గాలింపు

పుంగనూరు రూరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి వరకూ సెల్‌ఫోన్ చూస్తున్నాడని తల్లి మందలించడంతో కోనేరులో దూకి ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి వుదంతమిది.పుంగనూరు పట్టణంలోని ఏపీరావు వీధికి చెందిన మేస్త్రీ రెడ్డెప్ప కుమారుడు శ్రీనివాసులు(21) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.సోమవారం అర్ధరాత్రి వరకు సెల్‌ఫోన్ చూస్తుండడం గమనించిన తల్లి వెంకటలక్ష్మి మందలించింది.ఉదయం శ్రీనివాసులు కన్పించకపోవడంతో వెతికారు.మంగళవారం ఉదయం స్థానిక కోనేటి వద్ద చెప్పులను గుర్తించిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సీఐ శ్రీనివాసులు అగ్నిమాపక అధికారి సుబ్బరాజుకు సమాచారం ఇవ్వడంతో కోనేటిలో గాలించారు.శ్రీనివాసులు మృతదేహం బయటపడింది.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.**టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి కోనేటి వద్దకు చేరుకుని శ్రీనివాసులు తల్లిదండ్రులను ఓదార్చారు.**



పుంగనూరు బ్రాంచి కెనాల్‌కూ
లైనింగ్ పనులు

రామకుప్పంలో కుప్పం బ్రాంచి కెనాల్‌ను జూన్ 25వ తేదీన పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు

రూ.480 కోట్లను మంజూరు చేసిన ప్రభుత్వం

ఇప్పటికే కుప్పం కెనాల్‌కు రూ.197 కోట్లు..

చిత్తూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): హంద్రీ నీవా ప్రాజెక్టు పుంగనూరు బ్రాంచి కెనాల్‌కు కాంక్రీట్ లైనింగ్ పనుల కోసం రూ.480 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. గతంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోగా తాజాగా జీవో విడుదలైంది. అనంతపురం జిల్లాలోని పుంగనూరు బ్రాంచి కెనాల్‌కు రూ.319 కోట్లు, కుప్పం బ్రాంచి కెనాల్‌కు రూ.197 కోట్లను లైనింగ్ పనుల కోసం కేటాయించి. నెల రోజుల వ్యవధిలోనే సుమారు రూ.వెయ్యి కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది.హంద్రీ-నీవాను వైసీపీ ఐదేళ్ల పాలనలో నిర్లక్ష్యం చేసిన విషయం తెలిసిందే. ఎన్నికలు సమీపిస్తుండగా.. ఈ ఫిబ్రవరిలో అప్పటి సీఎం జగన్ రామకుప్పంలో హడావిడిగా కృష్ణాజలాలను విడుదల చేస్తున్నట్లు డ్రామా నడిపారు. మరుసటి రోజు నుంచే నీళ్ల రాకపోవడంతో నవ్వులపాలయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే సీఎం చంద్రబాబు హంద్రీ-నీవా మీద ప్రత్యేక దృష్టి సారించారు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే జూన్ 25వ తేదీన రామకుప్పంలోని హంద్రీ-నీవా కాలువను ఆయన పరిశీలించి పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు పంపమని ఆ శాఖ అధికారులను ఆదేశించారు.ప్రతిపాదనలకు అనుగుణంగా వరుసగా నిధులను విడుదల చేస్తున్నారు. కుప్పం బ్రాంచి కెనాల్ (కేబీసీ)లో కాంక్రీట్ లైనింగ్ పనుల కోసం ఈనెల 3వ తేదీన రూ.197 కోట్లను కేటాయించగా.. ఈ పనుల్ని రెండు విడతల్లో పూర్తి చేయనున్నారు.పుంగనూరు బ్రాంచి కెనాల్‌కు చెందిన 207.90వ కిలోమీటరు వద్ద కుప్పం బ్రాంచి కెనాల్ ప్రారంభమై 131 కిలోమీటర్లు ప్రయాణిస్తుందన్న విషయం తెలిసిందే. పుంగనూరు బ్రాంచి కెనాల్ (పీబీసీ) ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రారంభమై.. ఆ జిల్లాలో 75 కిలోమీటర్లు, మన ఉమ్మడి జిల్లాలో 145 కిలోమీటర్లు.. మొత్తంగా 220 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రయాణించే 0-75 కిలోమీటర్ల కెనాల్ లైనింగ్ పనుల కోసం రూ.319 కోట్లను ఇటీవల మంజూరు చేసిన విషయం తెలిసిందే.తాజాగా మన జిల్లా పరిధిలో ప్రయాణిస్తున్న 75వ కిలోమీటరు నుంచి 189వ కిలోమీటరు వరకు కాంక్రీట్ లైనింగ్ పనులు, 189-207 కిలోమీటర్ల మధ్య లైనింగ్‌తోపాటు విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఇక్కడ విస్తరణ చేస్తే 145 క్యూసెక్కుల సామర్థ్యం నుంచి 282 క్యూసెక్కుల వరకు పెరుగుతుంది. అంటే పీబీసీ 207.80 కిలోమీటరు నుంచి ప్రారంభమయ్యే కేబీసీ కోసం ఈ పనులు చేస్తున్నారు. దీని కోసం రూ.480.22 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. 207-220 కిలోమీటర్ల వరకు ఉన్న పీబీసీకి విస్తరణ, లైనింగ్ అవసరం లేదని భావించి.. ఆ ప్రాంతంలో పనులు చేపట్టడం లేదు.

● వైసీపీ హయాంలో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి చొరవతో పుంగనూరు బ్రాంచి కెనాల్‌ను విస్తరించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. లైనింగ్ పనులు చేస్తే ఆటోమేటిక్‌గా ప్రవాహ వేగం కూడా పెరుగుతుందని భావించిన కూటమి ప్రభుత్వం విస్తరణ చేపట్టకుండా లైనింగ్ పనుల్ని చేపట్టనుంది. అవసరం మేరకు 189-207 కిలోమీటర్ల మధ్యలో విస్తరణ కూడా చేస్తోంది.

రాయలచెరువులో నేటినుంచి పడవ పోటీలు

తిరుపతి(క్రీడలు), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి):రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువులో గురువారం నుంచి డ్రాగన్ బోట్ (పడవ) పోటీలు ప్రారంభంకానున్నాయి. శాప్, ఏపీ కెనాయింగ్, కయాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్యాన సీనియర్, జూనియర్ విభాగాల్లో నిర్వహిస్తున్న ఈ పోటీలు జనవరి 9వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఇందులో ప్రతిభ చూపిన వారిని వచ్చేనెల 3నుంచి 6వరకు ఢిల్లీలో సీనియర్.. 11నుంచి 16వరకు కేరళలో జరిగే జూనియర్ 13వ నేషనల్ డ్రాగన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేయనున్నారు. తొలిసారిగా ఇక్కడ జరిగే ఈ పోటీలకు విజయవాడ, వైజాగ్, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాల నుంచి ఇప్పటికే దాదాపు 50మంది పేర్లు నమోదు చేసుకున్నారు. రెండు బోట్లలో 12మంది చొప్పున ఉంటారు. వెయ్యి మీటర్ల పొడవును వేగంగా చేధించిన వారిని గుర్తిస్తారు. ఇలా పలు మార్లు పోటీలు ఏర్పాటుచేసి చివరగా ప్రతిభావంతంగా రాణించిన క్రీడాకారులను ఎంపిక చేసి జాతీయ స్థాయి పోటీలకు పంపుతారు.

ఎస్‌టీపీ ఏర్పాటయ్యేనా?

- మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు రూ.20 కోట్లు మంజూరు
- వివాదాస్పదంగా ఎంపిక చేసిన స్థలం
- పలమనేరు పెద్దచెరువు కలుషితం
- నిధుల మళ్లింపుతో ఆగిన కాలువల నిర్మాణం
- ఆందోళనలో ఆయకట్టు రైతులు



పలమనేరు పెద్దచెరువు

పలమనేరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పలమనేరుకు ఆనుకొనే ఉన్న పెద్దచెరువులో కలుస్తున్న మురుగునీటితో చెరువు కలుషితం కావడంతో పాటు స్థానికంగా భూగర్భజలాలు సైతం కలుషితమవుతున్నాయి. దీంతో గత మూడు దశాబ్దాలుగా మురుగునీటిని చెరువులో కలవకుండా మళ్లించాలని ప్రయత్నించిన ప్రజాప్రతినిధులు, అధికారులు మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. అయితే కేంద్రం నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం వివాదాస్పదంగా మారింది. ఈ స్థలం ఎంపికపై మున్సిపల్ కౌన్సిల్‌లో పలువురు అభ్యంతరం తెలపడంతో వాయిదా వేశారు. పెద్దచెరువులో మురుగునీరు కలిసే చోటనే మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు గతంలో ఎమ్మెల్యే పట్నం సుబ్బయ్య హయాంలో ప్రాథమికంగా భావించారు. ఆ తర్వాత ఆ ప్రతిపాదనే అటకెక్కింది. మురుగునీటిని పెద్దచెరువులో కలవకుండా ప్రత్యేక కాలువను నిర్మించి ఆయకట్టులోని రాజకాలువకు మళ్లించారు. అయితే ఆయకట్టు రైతులు తమ భూముల్లో మురుగునీరు నిలిచిపోతోందని అభ్యంతరం చెప్పడంతో మళ్లీ మురుగునీటిని చెరువులోకి వదిలేశారు. అయితే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మురుగునీరు చెరువులో కలవకుండా రూ.కోటితో చెరువులో గుండుబావి సమీపం నుంచి ప్రస్తుతం మురుగునీరు చెరువులో కలిసే ప్రాంతం వరకు ప్రత్యేకంగా పెద్దకాలువ నిర్మాణం చేపట్టారు. అయితే ఇందుకు కేటాయించిన నిధులు మళ్లించడంతో కాలువ నిర్మాణం అర్థాంతరంగా ఆగిపోయింది. కాలువ నిర్మాణం కోసం చెరువులో ఉన్న నీటిని తొలగించేందుకు మూడేళ్లక్రితం చెరువు కట్టకు గండి కొట్టారు. అయితే నేటికీ పట్టించుకోకపోవడంతో చెరువులో చేరిన నీరు వృథాగా పోతోంది. కాలువ నిర్మాణం కోసం అధికారులు 14వ ఆర్థిక సంఘం నిధులతో అంచనాలు సిద్ధం చేసినా ... గత్యంతరం లేక పలమనేరు మున్సిపాలిటీలో ఆ నిధులను గత ప్రభుత్వంలో విద్యుత్ చార్జీల బకాయిలకు జమచేసేశారు.



కట్టకు కొట్టిన గండి నుంచి వెళుతున్న వర్షపు నీరు



మురుగునీటి కాలువల్లో నిలిచిన మురుగునీరు

మళ్లీ తెరపైకి మురుగునీటి శుద్ధి కేంద్రం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు రూ.20 కోట్లు మంజూరు చేయడంతో పెద్దచెరువు ఆయకట్టు ప్రాంతంలోనే కేంద్రం ఏర్పాటుకు అధికారులు నిర్ణయించారు. రెవెన్యూ అధికారులు ఇందుకోసం 3.5 ఎకరాలను ఆయకట్టులో గుర్తించారు. ఎకరాకు ప్రభుత్వం రూ.2 కోట్లు చొప్పున చెల్లిస్తుందని ఆయకట్టు రైతులను భూసేకరణకు ఒప్పించారు. అయితే రెండురోజుల క్రితం జరిగిన మున్సిపల్ సమావేశంలో పాలకవర్గం ఆమోదాన్ని వాయిదా వేశారు. ఆయకట్టు మధ్యలో ఏర్పాటు చేస్తే భూములు సాగుచేసేందుకు ఇబ్బందికరంగా ఉంటుందని పలువురు ప్రశ్నించారు.



ఆయకట్టు మధ్యలో మురుగునీటి శుద్ధికేంద్రం ఏర్పాటుకు ఎంపికచేసిన స్థలం

ఎస్‌టీపీ వస్తుందని ముందుగానే పసికట్టి

ప్రస్తుతం అధికారులు మురుగునీటి శుద్ధి కేంద్రం(ఎస్‌టీపీ) ఏర్పాటుకు కావాల్సిన భూసేకరణను ముందుగానే పసిగట్టి ఓ వ్యక్తి తనకున్న 1.80 ఎకరాలతో పాటు పక్కనే ఉన్న రైతుల నుంచి కారుచౌకగా భూములు కొనుగోలు చేశాడని పలువురు ఆరోపిస్తున్నారు. అతడి లబ్ధి కోసమే అధికారులు ప్రయత్నిస్తున్నారని వాపోతున్నారు. ఆయకట్టు మధ్యలో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు వివాదాస్పదంగా మారింది.

చెరువులోనే కేంద్రం ఏర్పాటుతో ప్రయోజనాలు

పలమనేరు పెద్దచెరువులో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. పెద్దచెరువు దాదాపు 80 ఎకరాల విస్తీర్ణం ఉండగా.. ఇందులో దాదాపు 15 ఎకరాల వరకు ఆక్రమణలో ఉంది. కేంద్రం ఏర్పాటుతో ఆక్రమణలు తొలగించినా కేంద్రం నిర్మాణానికి కావాల్సిన 3.5 ఎకరాల స్థలం సమకూరుతుంది. అలాగే ఎవరికీ నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం ఉండదు. కేంద్రంలో శుభ్రం చేసిన అనంతరం ఆయకట్టుకు శుద్ధి చేసిన నీటిని వాడుకునే అవకాశం ఉంటుంది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి పలమనేరులో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుపై స్థానికులు, ఆయకట్టు రైతుల అభిప్రాయాన్ని తీసుకోవాలని కోరుతున్నారు.

మూడు మండలాల్లో వర్షం

చిత్తూరు సెంట్రల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మూడు మండలాల్లో వర్షం కురిసింది. శనివారం ఉదయం 8 నుంచి ఆదివారం ఉదయం 8 గంటల వరకు విజయపురంలో 2.4, నగరిలో 2.2, నింద్ర 1.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

శ్రీకృష్ణ ఆలయానికి రూ. 10లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న రామచంద్రయాదవ్

పుంగనూరు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి):పుంగనూరు సమీపంలో వున్న కృష్ణమరెడ్డిపల్లె మార్గంలోని శ్రీకృష్ణ దేవాలయ అభివృద్ధి కోసం బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ రూ. 10లక్షలు విరాళం అందజేశారు. రోజూ జరిగే పూజా కార్యక్రమాలు, జన్మనక్షత్రం, రోహిణి నక్షత్రం రోజున జరిగే కల్యాణోత్సవాలకు తాను సహాయ సహకారాలు అందించనున్నట్లు వివరించారు. శ్రీకృష్ణ జన్మాష్టమికి యేటా రూ. 2లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు రెడ్డెప్ప యాదవ్, ఎర్రప్ప యాదవ్, లింగమూర్తి, మునిరత్నం, గంగులమ్మ, గౌరమ్మ, వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణ, కృష్ణమూర్తి, నారాయణ, మునిరాజ తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకంలో పోటెత్తిన భక్తులు

స్వామి దర్శనానికి నాలుగు గంటల సమయం



ఆలయం వెలుపలికి వచ్చిన భక్తుల క్యూలైను

ఐరాల(కాణిపాకం), డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో బుధవారం వరసిద్ధుడి దర్శనానికి భక్తులు పోటెత్తారు. అధిక సంఖ్యలో విచ్చేయడంతో రూ.100,రూ.150 క్యూలైన్లు కిటకిటలాడాయి. రూ.150 క్యూలైన్ నిండిపోయి భక్తులు ఆలయం వెలుపల వరకు విస్తరించింది. ఉచిత దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టింది. క్యూలైన్లలో భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

నేటినుంచి ఓపెన్ స్కూల్లో తత్కాల్ అడ్మిషన్లు

చిత్తూరు సెంట్రల్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా టెన్త్, ఇంటర్‌లో తత్కాల్‌లో అడ్మిషన్లు పొందడానికి అవకాశం కల్పించినట్లు డీఈవో వరలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నుంచి నెలాఖరు వరకు సాధారణ ఫీజుకు అదనంగా తత్కాల్ ప్రవేశ రుసుం రూ.600 చెల్లించి అడ్మిషన్లు పొందవచ్చన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమీపంలోని స్టడీ సెంటర్, డీఈవో కార్యాలయంలోని ఓపెన్‌స్కూల్ విభాగంలో సంప్రదించాలని కోరారు.

కబేళాలకు తరలిస్తున్న పశువుల కంటైనర్ సీజ్



పశువుల లారీని అడ్డుకుంటున్న యువకులు

పుంగనూరు, డిసెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): హైదరాబాదు నుంచి కేరళకు పశువులను తరలిస్తున్న కంటైనర్‌ను పుంగనూరు బైపాస్‌రోడ్డులో బుధవారం యువకులు అడ్డుకున్నారు.కమతంపల్లె క్రాస్ వద్ద ఎంహెచ్468ఎఫ్4867 నెంబరు గల కంటైనర్‌ను అడ్డుకుని లోపల పరిశీలించగా 35 ఆవులు, 7 బర్రెలు ఉన్నట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ శ్రీనివాసులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. పుంగనూరు మీదుగా రోజూ వందల సంఖ్యలో గోవులను కబేళాలకు తరలిస్తున్నారని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని యువకులు డిమాండ్ చేశారు.కంటైనర్‌ను మార్కెట్ యార్డుకు తరలించి కేసు నమోదు చేస్తామని ఆందోళనకారులకు పోలీసులు తెలిపారు.మంగళవారం నుంచి నీరు, మేత లేకుండా నరకయాతన పడుతున్న పశువులకు స్థానిక బీసీవైపార్టీ నాయకులు మేత ఖర్చులు భరించేందుకు ముందుకొచ్చారు.తరువాత మార్కెట్ యార్డులో కంటైనర్ కనిపించడంలేదని, కొందరు రాజకీయనాయకుల ప్రయేయంతో ఆవులను మళ్లీ గోశాలకు తరలించి పోలీసులు చేతులు దులుపుకున్నారని పుకార్లు షికారు చేశాయి. ఈ విషయంపై సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ కంటైనర్‌ను సీజ్ చేసి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.పశువులను తిరుపతి గోశాలకు తరలించినట్లు తెలిపారు.

తిరుమల పరకామణిలో చోరీపై విచారణ కమిషన్ వేయాలి

- రవికుమార్ నుంచి కోట్లాది రూపాయలు చేతులు మారాయి
- ఒకే అపార్టుమెంటులో కొన్న 14 ప్లాట్లు టీటీడీకి రాయించుకుని రాజీ చేశారు
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తే అందరి జాతకాలు బయటకొస్తాయ్
- టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి



అపార్టుమెంట్‌లో ఫ్లాట్లను పరిశీలిస్తున్న భానుప్రకాష్‌రెడ్డి

తిరుపతి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి పరకామణిలో దొంగతనంపై విచారణ కమిషన్ వేయాలని టీటీడీ బోర్డు సభ్యుడు, బీజేపీ నేత భానుప్రకాష్ రెడ్డి డిమాండు చేశారు. పరకామణి జియ్యర్ మఠం ఉద్యోగి రవికుమార్ శ్రీవారి సొమ్మును దొంగలించి లోక్ అదాలత్‌లో రాజీ పడి టీటీడీకి స్వాధీనం చేసిన ఆస్తులను బుధవారం ఆయన పరిశీలించారు. తిరుపతిలోని మంగళం పోలీస్ స్టేషన్ ఎదురుగాగల పసుపర్తి అపార్ట్‌మెంట్‌లో శ్రీవారి సొమ్ముతో కొనుగోలు చేసిన 14 ఫ్లాట్లను మీడియాకు చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023లో పరకామణి చోరీపై జియ్యర్ మఠం ఉద్యోగి రవికుమార్‌పై నమోదైన కేసును పునర్విచారణ చేయాలని ఇప్పటికే టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావుకు విజ్ఞప్తి చేశానన్నారు. పోలీసుల ఒత్తిడితో లోక్ అదాలత్‌లో రాజీ పడ్డామని విజిలెన్స్ అధికారులు ఇచ్చిన నివేదికను ఆయన తప్పుబట్టారు. శ్రీవారి హుండీ కాజేసి కూడగట్టిన రూ.40 కోట్ల విలువైన ఆస్తులను రవికుమార్ టీటీడీకి బదిలీ చేశారని చెప్పారు. అప్పటి విజిలెన్స్ అధికారులు అతన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారన్నారు. అయితే కేసు రాజీపై పలు అనుమానాలను ఆయన వ్యక్తం చేశారు. రాజీ కోసం ఒత్తిడి చేసిన పోలీసులు, టీటీడీ అధికారులు ఎవరో తేల్చాలని డిమాండ్ చేశారు. దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతామన్నారు. హుండీలో రవికుమార్ దోచేసిన మొత్తాన్ని కక్కిస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం శ్రీవారి ఖజానాను దోచుకుందని మండిపడ్డారు. టీటీడీ విజిలెన్స్ రిపోర్టులో రూ.72వేల విదేశీ కరెన్సీ పట్టుకున్నట్టు ఉందన్నారు. ఇండియన్ పోలీస్ సర్వీస్‌ను జగన్మోహన్ రెడ్డి పొలిటికల్ సర్వీసుగా మార్చాడని ఆరోపించారు. అప్పటి టీటీడీ పాలక మండలిలో ఎవరెవరు ఒత్తిడి చేశారో తేలాల్సిన అవసరం ఉందన్నారు. రవికుమార్ నుంచి పసుపర్తి అపార్ట్‌మెంట్‌లో 14ఫ్లాట్‌లను టీటీడీ రాయించుకుందన్నారు. ఇవన్నీ దాదాపు రూ10కోట్లు విలువ చేస్తాయన్నారు. పూర్తిస్థాయిలో హైకోర్టు జడ్జితో విచారణ చేయించాలని, దోషులను భక్తుల ముందు నిలబెడతామని హెచ్చరించారు. దాదాపు రూ.500కోట్ల కుంభకోణం నడిచిందని, రవికుమార్ నుంచి కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. అందుకే ఈకేసును నీరుగార్చారన్నారు. దీనికి సంబంధించి సాక్ష్యాధారాలు లేకుండా సీసీ ఫుటేజీని కూడా తొలగించారని చెప్పారు. ఈ కుంభకోణంలో పెద్ద తలల బాగోతం బయటపడుతుండడంతో రవికుమార్ ప్రాణాలకు కూడా ప్రమాదం ఉందని, ఆయనకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే అందరి జాతకాలు బయటపెడతామని, విజిలెన్స్ నివేదిక చదివిన తర్వాత టీటీడీలో ఇంత దారుణాలు జరిగాయా? అని కంట్లో నీళ్లు వచ్చాయన్నారు. దీనిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని కలిసి వివరించానని చెప్పారు. బీజేపీ నేత, అడ్వకేట్ అజయకుమార్ మాట్లాడుతూ.. భక్తులు సమర్పించిన కానుకలను దొంగలించిన రవికుమార్ కేసులో బలమైన 409 సెక్షన్ నమోదు చేయకుండా నామమాత్రపు సెక్షన్లు పెట్టి కేసు నమోదు చేశారన్నారు. ఉన్నతస్థాయి విచారణ జరిగితే ఈకేసు వెనుక ఉన్నవారు బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరప్రసాద్, పొనగంటి భాస్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పొలంలో దంపతుల ఆత్మహత్య

- కుటుంబ కలహాలే కారణం



సురేంద్రనాయుడు, లత దంపతులు (ఫైల్ ఫొటో) - తల్లితండ్రుల మృతితో విలపిస్తున్న పెద్ద కుమార్తె సైనా

చంద్రగిరి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): చంద్రగిరి మండలం రామిరెడ్డిపల్లె పంచాయతీ కూచువారిపల్లెలోని పొలంలో బుధవారం దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు.. కూచువారిపల్లెకు చెందిన సురేంద్రనాయుడు, లత దంపతులు తిరుపతిలో నివాసం ఉంటున్నారు. సురేంద్రనాయుడు ఎస్పీడీసీఎల్‌లో సీనియర్ లైన్‌మన్‌గా పనిచేస్తున్నారు. ఇద్దరు కుమార్తెలకూ వివాహమైంది పెద్ద కుమార్తె సైనా మలేషియాలో, చిన్న కుమార్తె లిఖిత అమెరికాలో స్థిరపడ్డారు. నాలుగు రోజుల క్రితం సైనా పుట్టింటికి వచ్చారు. బుధవారం ఉదయం ఇంట్లో చిన్నపాటి గొడవ జరిగింది. అనంతరం సురేంద్రనాయుడు, లత దంపతులు ద్విచక్ర వాహనంలో తిరుపతి నుంచి కూచువారిపల్లె వద్ద పొలానికి వచ్చారు.అక్కడి వేపచెట్టుకు ఉరేసుకున్నారు. సమీపాన ఇటుక బట్టీ కార్మికులు చూసి, స్థానికులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు.బంధువులు, స్థానికులు వీరి మృతదేహాలను చూసి భోరున విలపించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డాగ్ స్క్వాడ్‌ను రప్పించి తనిఖీలు నిర్వహించారు. చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ కలహాల వల్ల ఆత్మహత్య చేసుకొన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

9నుంచి వైకుంఠ ద్వారదర్శనాల టోకెన్ల జారీ

టీటీడీ ఈవో శ్యామలరావు

తిరుపతి(నేరవిభాగం), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారదర్శనాలకు సంబంధించిన టోకెన్లను జనవరి 9వ తేదీ ఉదయం 5 గంటల నుంచి మూడు రోజుల పాటు తిరుపతిలోని ఎనిమిది కౌంటర్లు, తిరుమలలోని ఒక కౌంటరు ద్వారా టికెట్లు జారీ చేస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. తిరుపతి భూదేవి కాంప్లెక్సు వద్ద బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భక్తులు ఆధార్ కార్డులు చూపించి, టోకెన్లు పొందవచ్చన్నారు. ఈసారి ఫొటోతో కూడిన స్లిప్పులు జారీ చేస్తున్నట్లు చెప్పారు. 10నుంచి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు.అంతకు ముందు ఈవో శ్యామలరావు తిరుపతిలో సుడిగాలి పర్యటన చేశారు. వైకుంఠ ఏకాదశికి సంబంధించి జారీ చేయనున్న టికెట్ కౌంటర్లను పరిశీలించారు. ముందుగా రామచంద్ర పుష్కరిణి వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. గత ఏడాది 10 రోజుల పాటు టికెట్లు జారీ చేశామని, ఈసారి మూడు రోజులు మాత్రమే ఇస్తే కౌంటర్ల వద్ద తొక్కిసలాట జరిగే అవకాశాలున్నాయని అధికారులు ఈవో దృష్టికి తెచ్చారు. కొన్ని కౌంటర్ల వద్ద భక్తులు గంటల తరబడి రోడ్లపై నిలబడాల్సి వస్తుందని చెప్పగా టెంట్లు వేసి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఈవో ఆదేశించారు. అనంతరం భూదేవి కాంప్లెక్సు, జీవకోన, మున్సిపల్ గ్రౌండు, బైరాగిపట్టెడ, ఎంఆర్‌పల్లి ప్రాంతాల్లో కౌంటర్ల స్థితిగతులపై ఆరా తీశారు. కౌంటర్ల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు, ఆహార పొట్లాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు, టీటీడీ, రెవెన్యూ, ఇతర శాఖలు సమన్వయంతో పనిచేసి మంచి పేరు తీసుకురావాలన్నారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్‌వో శ్రీధర్, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఈ సత్యనారాయణ, ఎస్ఈ వెంకటేశ్వర్లు, మనోహర్, ట్రాన్స్‌పోర్టు జీఎం శేషారెడ్డి, టీటీడీ చీఫ్ పీఆర్ఓ రవి, తిరుపతి అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవిమనోహరాచారి, తిరుపతి డీఎస్పీ వెంకటనారాయణ, వీజీవో, ఏవీఎస్ఓలు మోహన్‌రెడ్డి, సతీష్ ఆయన వెంట ఉన్నారు.

గుడిపాల పీహెచ్‌సీ వద్ద ఘర్షణ

- ఒకరికి గాయాలు
- పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి





గుడిపాల పీహెచ్‌సీ వద్ద పోలీసులు - ధ్వంసమైన పీహెచ్‌సీలోని స్టెరిలైజర్

గుడిపాల, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): గుడిపాల పీహెచ్‌సీ వద్ద ఘర్షణ జరిగింది. ఒకరికి గాయాలయ్యాయి. పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.చిత్తూరురూరల్ మండలం తుమ్మిందపాళ్యంకు చెందిన మురళి, గుడిపాల మండలం బసవాపల్లె దళితవాడకు చెందిన కొందరు వ్యక్తులు నరహరిపేట క్రాస్‌లోని ఓ హోటల్‌లో క్రిస్మస్ సందర్భంగా వేడుకలు జరుపుకుంటున్నారు. మద్యం మత్తులో ఉన్న బవానపల్లెకు చెందిన కొందరు వ్యక్తులు బుధవారం రాత్రి ఏడు గంటలకు మురళిపై దాడిచేసి గాయపరిచారు. బాధితుడిని చికిత్స నిమిత్తం గుడిపాల పీహెచ్‌సీకి తరలించారు. విషయం తెలుసుకున్న మురళి స్నేహితుడు, గుడిపాల మండలం తుమ్మలవారిపల్లెకి జాన్సన్ రాత్రి ఎనిమిది గంటలకు ఆస్పత్రి వద్దకు చేరుకున్నాడు. మరోవైపు బసవాపల్లెకి చెందిన కాలనీవాసులు కూడా ఆస్పత్రి వద్దకొచ్చారు. ఈ సందర్భంగా మాటామాటా పెరిగి జాన్సన్‌పైనా బసవాపల్లెకు చెందినవారు దాడిచేసి గాయపరిచారు. ఆస్పత్రిలోని స్టెరిలైజర్‌ను ధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో తుమ్మలవారిపల్లె నుంచి కూడా కొందరు వచ్చి జాన్సన్‌కు మద్దతుగా నిలిచారు. రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సమాచారం అందుకున్న ఎస్‌ఐ రామ్మోహన్ తన సిబ్బందితో ఆస్పత్రికి చేరుకున్నారు. ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. దాడి చేసినవారిపై కేసు నమోదు చేస్తామని ఎస్‌ఐ హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

రేపటి నుంచి పవన్ కల్యాణ్ జాతీయ నాటకోత్సవాలు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): నగరంలో శుక్రవారం నుంచి పవన్ కల్యాణ్ జాతీయ నాటకోత్సవాలు నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు మహతి కళా క్షేత్రంలో చేపట్టే ఈ కార్యక్రమాన్ని సుబ్బరాజు నాటక కళా పరిషత్ నిర్వహించనుంది. ఆ వివరాలను నిర్వాహకుడు కోనేటి సుబ్బరాజు బుధవారం విలేకరులకు వివరించారు. ఈ పోటీలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభిస్తారని తెలిపారు. 27న పుత్రదేవోభవ, ఆశకదరా శివ, హెచ్చరిక, 28న తపన, నిన్ను నువ్వు తెలుసుకో, తితిక్ష, అనగనగా ఒక రాజు..అనగనగా ఒక రాణి, 29న అంగికం భువనంయశ్య, యస్ నేనే నాటకాలు ప్రదర్శిస్తామన్నారు. తొలి మూడు స్థానాల్లో విజేతలకు రూ.40 వేల నగదు బహుమతులు, మరో పది మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు. 90 బృందాలు పేర్లు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. సమావేశంలో సుబ్బరాజు నాటక కళా పరిషత్ అధ్యక్షుడు కోనేటి సుబ్బరాజు, ఉపాధ్యక్షులు ఆమూరి సుబ్రమణ్యం, సహాయ కార్యదర్శులు గోపాలరావు, మునిసుబ్రమణ్యం, కార్యవర్గ సభ్యులు జింకా నారాయణస్వామి, యశోద, శ్రీధర్ పాల్గొన్నారు.

జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు



కుప్పం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 16, 17, 18 వార్డుల్లో బుధవారం టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు జోరుగా జరిగింది. ఆయా వార్డుల్లో పలువురు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పి.గోపీనాథ్, యూనిట్ ఇన్‌చార్జి ఆర్‌ఆర్ రవి, విస్తరణ కమిటీ సభ్యుడు మంజునాథ్, బూత్ కన్వీనర్ సుబ్బు, శ్యామ్ సుందర్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహేంద్రకు టీడీపీ నేతల నివాళులు



మహేంద్ర మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కంచర్ల, పీఎస్ఎం

రామకుప్పం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో మృతి చెందిన శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లెకు చెందిన విద్యార్థి మహేంద్రకు బుధవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిరత్నం టీడీపీ శ్రేణులతో కలిసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నేతలు అనసూయ, ఐటీడీపీ నేత రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

సోమల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములను భూమి లేని వారికి పంపిణీ చేయాలని టీడీపీ మైనారిటీ విభాగం ఆర్గనైజింగ్ కార్యదర్శి అష్రఫ్ అలీ కోరారు. బుధవారం నంజంపేట ఫిరంగుల గుట్టలో గిరిజనులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 80 శాతం భూమి లేని నిరుపేదలు ఉన్నారని, అధికారులు సర్వే చేసి నిరుపేదలకు ప్రభుత్వ మిగులు భూములు పంపిణీ చేయాలన్నారు. నిరుపేదలకు ప్రభుత్వమే ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి శాశ్వత గృహ వసతి కల్పించాలని కోరారు.

పురుగులమందు తాగిన వృద్ధుడి మృతి

సోమల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సోమల మండలం నెల్లిమంద పంచాయతీ గొల్లపల్లెకు చెందిన చిన్నగంగయ్య పురుగులమందు తాగి బుధవారం మృతి చెందినట్లు సోమల ఎస్‌ఐ శివశంకర్ తెలిపారు. చిన్నగంగయ్య ఈనెల 21న అనారోగ్య సమస్యలతో ఇంట్లోనే పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గుర్తించి పీలేరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చౌడేశ్వరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

రామకుప్పం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలం కంబాల దేవులపల్లెలోని సప్తమాతృక సమేత చౌడేశ్వరమ్మ ఆలయంలో మార్గశిర మాసాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ పురోహితులు హరినాథ్ అమ్మవార్లకు పంచామృతాభిషేకాలు నిర్వహించి విశేష అలంకరణలు చేశారు. భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

27న జాబ్‌మేళా

పలమనేరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 27న శుక్రవారం నిరుద్యోగ యువతీ యువకుల కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశులు తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, సీడప్, డీఆర్‌డీఏ సంయుక్తంగా ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. టాటా క్యాపిటల్ లిమిటెడ్, మెడ్‌ప్లస్, సుగుణా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర సంస్థలు పాల్గొంటాయన్నారు. పదో తరగతి, ఇంటర్, ట్రిపుల్‌ఐ, డిగ్రీ ఫెయిల్, పాస్, డెయిరీ టెక్నాలజీ చదివిన 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనవచ్చన్నారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అకాల వర్షాలతోనే టమోటా పంటకు నష్టం



పంటను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారిణి సంతోషికుమారి

రొంపిచెర్ల, డిసెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గానుగచింత పంచాయతీ గొల్లపల్లెకు చెందిన రైతు పెద్దబ్బ టమోటా పంటను ఉద్యాన అధికారిణి సంతోషికుమారి బుధవారం పరిశీలించారు. ఈనెల 23న 'ఆంధ్రజ్యోతి'లో 'నకిలీ విత్తన నారుతో నష్టపోయిన రైతు' శీర్షికన ప్రచురితమైన వార్తకు ఆమె స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనంలో ఎలాంటి లోపం లేదని.. అకాల వర్షాలు ఎక్కువగా కురవడంతో నేలలో తేమ శాతం ఎక్కువై నష్టం జరిగిందని తెలిపారు. 1.5 ఎకరాల టమోటా సాగుకు సుమారు రూ.2 లక్షలు ఖర్చు చేశానని.. అయితే కేవలం రూ.5 వేలు రాబడి వచ్చిందని వాపోయారు.

నేడు పడిమెట్ల పూజోత్సవం

సదుం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎర్రాతివారిపల్లె బురుజు కొండపై వెలసిన అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం పడిమెట్ల పూజోత్సవం ఘనంగా నిర్వహించ నున్నట్లు ఆలయ మేనేజర్ భాస్కర్‌రాజు తెలిపారు. ఆలయ ధర్మకర్త, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కేరళ సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అయ్యప్ప భక్తులు పాల్గొనాలని కోరారు.

పీఈఎస్‌లో ఉచిత వైద్య శిబిరం

కుప్పం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పీఈఎస్ ఆసుపత్రిలో ఈనెల 23 నుంచి 31 వరకు ఉచిత వైద్య శిబిరం కొనసాగున్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్య తెలిపారు. సాధారణ వైద్యం, చిన్నపిల్లల సమస్యలు, జనరల్ సర్జరీ, ఎముకలు, కీళ్లు, ప్రసూతి, స్త్రీ గర్భకోశ విభాగాలలో వివిధ వ్యాధుల చికిత్స కోసం అడ్మిట్ అయిన వారికి మూత్ర పరీక్షలు, ఎక్స్‌రే, స్కానింగ్, షుగర్ పరీక్ష, డెలివరీ ఛార్జీలు, అన్ని ఆపరేషన్ ఛార్జీలు ఉచితంగా చేస్తామని పేర్కొన్నారు. సంబంధిత విభాగాల వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

● ఊరూరా పేదలకు దుస్తులు, నిత్యావసరాల పంపిణీ ● అన్నదానాలు



కుప్పంలోని క్రైస్ట్ లూథరన్ చర్చిలో..



చౌడేపల్లెలో పేదలకు దుప్పట్ల పంపిణీ



పుంగనూరులో పాల్గొన్న చల్లా రామచంద్రారెడ్డి



కుప్పం: క్రిస్మస్ కానుకలు అందిస్తున్న బీసీ నాగరాజ్



పుంగనూరులో ప్రార్థనలు



పలమనేరు సీఎస్‌ఐ చర్చి ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



కల్లూరు చర్చిలో ప్రార్థనలు



రామకుప్పంలో...



శాంతిపురంలో ప్రార్థనలు



వి.కోటలో దుస్తుల పంపిణీ



బైరెడ్డిపల్లె చర్చిలో ..

కుప్పం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కుప్పంలోని పలు చర్చిల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ.నాగరాజ్ బీసీఎన్ చారిటబుల్ ట్రస్టు తరపున నిరుపేద క్రైస్తవులకు బియ్యం, ఇతర నిత్యావసరాలు అందించారు.

● పలమనేరు: ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడచుకోవాలని పలమనేరు ఎమ్మెల్యే అమనాథరెడ్డి అన్నారు. పలమనేరులో బుధవారం క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి స్థానికంగా ఉన్న పురాతన సీఎస్ఐ చర్చి, గుడియాత్తం రోడ్డుపక్కన నిర్మించిన నూతన సీఎస్ఐ చర్చి, శ్రీనగర్ కాలనీలోని క్రిస్టియన్ అసెంబ్లీ చర్చిలలో పాల్గొన్నారు. నూతన సీఎస్ఐ చర్చి ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. క్రిస్టియన్ అసెంబ్లీ చర్చిలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే పలువురు నాయకుల ఇళ్లల్లో జరిగిన కార్యక్రమాలకు హాజరయ్యారు.

● కల్లూరు: ఏసుక్రీస్తు మార్గంలో అందరూ నడుద్దామని పాస్టర్ ధన్‌రాజ్ అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు పట్టణం బీసీ కాలనీలోని చర్చిలో బుధవారం భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్ ధన్‌రాజ్ చర్చి ప్రార్థనలు చేశారు. దుస్తులు, అన్నదానం చేశారు.

● పుంగనూరు రూరల్: పుంగనూరు పట్టణంలోని సీఎస్ఐ, మార్లపల్లెలోని డాన్‌బాస్కో చర్చిలతో పాటు పలు చర్చిల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు జరిగాయి. పేదలకు అన్నదానం, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ రాఖేశ్‌నిమ్రోద్, సభ్యులు భరత్‌భూషన్, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక టీడీపీ నాయకుడు పోలీస్‌గిరి ఇంటి వద్ద జరిగిన వేడుకలకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి హాజరయ్యారు.

మందుబాబులకు నిలయంగా పాత కలెక్టరేట్ ఆవరణ

చిత్తూరు కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): గిరింపేట పాత కలెక్టరేట్ కార్యాలయం ఆవరణం మందు బాబులకు నిలయంగా మారింది. 1910 నుంచి 2008 వరకు పాత కలెక్టరేట్ కార్యాలయం ఒక వెలుగు వెలిగింది. 2008లో కొత్త కలెక్టరేట్ నిర్మాణం పూర్తి కాగానే దాని ఆలన పాలన కరవై చివరకు తాగుబోతులకు నిలయంగా మారింది. ప్రస్తుతం పాత కలెక్టర్ కార్యాలయంలో ఎన్‌సీసీ, డీవైఈవో, చుడా తదితర శాఖలున్నా వారు పట్టించుకోకపోవడంతో మందుబాబుల ఆగడాలు రోజురోజుకు ఎక్కువైపోతున్నాయి. దీనిపై పరిసర ప్రాంతాల ప్రజలు.. కలెక్టరుకు ఫిర్యాదు చేసినా పరిస్థితిలో మార్పురాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పాత కలెక్టరేట్ ఆవరణలో ఖాళీ మద్యం, నీళ్ల బాటిళ్లు

కాణిపాకంలో హనుమాన్ చాలీసా



ఐరాల(కాణిపాకం), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాణిపాక క్షేత్రంలో బుధవారం హనుమాన్ చాలీసాను వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆస్థాన మండపంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు హనుమాన్ చాలీసా భజనలు, సంకీర్తనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చెన్నైకి చెందిన ఉదయ్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈవో పెంచలకిషోర్, ఏఈవోలు రవీంద్రబాబు, ఎస్వీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బంగారుపాళ్యం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కరణం సంక్షేమ సంఘ నూతన క్యాలెండర్‌ను బుధవారం మొగిలీశ్వరాలయంలో అధ్యక్షుడు భాస్కర్ పిళ్లై ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యదర్శి రవీంద్రప్రసాద్, షణ్ముగ పిళ్లై, సుబ్రమణ్యం పిళ్లై, సురేష్ బాబు, రవిచంద్ర, హరిహరప్రసాద్, శంకరన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయ హుండీ లెక్కింపు



వెదురుకుప్పం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం బంగారమ్మ ఆలయ హుండీ లెక్కింపు బుధవారం జరిగింది. హుండీ లెక్కింపులో రూ.1,30,370 ఆదాయం వచ్చింది. కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



చిత్తూరు అర్బన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నగరంలో ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. టూటౌన్ సీఐ నెట్టికంఠయ్య తెలిపిన వివరాల మేరకు.. సిద్ధార్థ్ నగర్‌కు చెందిన శంకర్ నారాయణకు మతిస్థిమితం లేదు. బుధవారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, తెలిసినవారి ఇళ్లలో గాలించినా ఆచూకీ తెలియలేదు. దీంతో పోలీసులకు కుటుంబీకులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు

వెదురుకుప్పం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వెదురుకుప్పం మండలం కొమరగుంటలోని ప్రభుత్వ భూమిలో బుధవారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. కొమరగుంట రెవెన్యూ లెక్కదాఖలు సర్వే నెంబరు-94/22 విస్తీర్ణంలో 1.93 సెంట్లు ప్రభుత్వ భూమి అని, ఇందులో ఎవరైనా ప్రవేశిస్తే శిక్షార్హులన్న బోర్డును రెవెన్యూ సిబ్బంది పెట్టారు.

వరసిద్ధుడి సేవలో న్యాయమూర్తులు

ఐరాల(కాణిపాకం), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఏపీ, ముంబై హైకోర్టుల న్యాయమూర్తులు జస్టిస్ తోటా చంద్రధనశేఖర్, జస్టిస్ శ్యామ్‌సి.చందక్ బుధవారం కాణిపాక వరసిద్ధుడిని వేర్వేరుగా దర్శించుకున్నారు. వీరికి ఆలయాధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ కోదండపాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



జస్టిస్ శ్యామ్‌సి.చందక్‌కి జ్ఞాపికను అందిస్తున్న ఏఈవో రవీంద్రబాబు

ఘనంగా వాజ్‌పేయి శతజయంతి

పలమనేరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పలమనేరులో బుధవారం దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు. బీజేపీ నాయకులు నాయని రామన్న, అంజనేయులు, వెంకటేసురెడ్డి, శివశంకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వరదరాజులు నాయుడు, లోకనాథనాయుడు, రమాదేవి, ఆర్.మాధవ్ పాల్గొన్నారు.

● రామకుప్పం: మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతిని బుధవారం రామకుప్పం బీజేపీ నేతలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు రాజసింహ, అంజనేయప్ప, వెంకటేశ్, వెంకటరమణ, నాగరాజు, కార్తీక్, అప్పస్వామి, లోకేష్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పలమనేరులో వాజపేయి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ నేతలు

పుంగనూరు రూరల్: దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను బుధవారం పుంగనూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఇందిరా సర్కిల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నరసింహులు, పెద్దమఠం బాబు, ప్రసాద్‌స్వామి, మల్లికారాణి, ప్రసాద్, కుట్టి పాల్గొన్నారు.

● వాజ్‌పేయి జయంతి సందర్భంగా బుధవారం బీజేపీ మండల అధ్యక్షులను ఎంపిక చేశారు. వి.కోట మండల బీజేపీ అధ్యక్షులుగా జి.సోమశేఖర్, రొంపిచెర్ల మండల అధ్యక్షుడిగా గెరిగి నాగరాజ, చౌడేపల్లె బీజేపీ మండలాధ్యక్షులుగా మనోహర్ , గుడుపల్లె మండల అధ్యక్షుడిగా రామచంద్రుడు , సోమల బీజేపీ మండల అధ్యక్షుడుగా హేమగిరిలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. వీరిని బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు.

హైందవ శంఖారావానికి ప్రత్యేక రైలు

సోమల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జనవరి 5న విజయవాడలో జరగనున్న హైందవ శంఖారావం సభకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినట్లు పుంగనూరు బీజేపీ కన్వీనర్ మదన్‌మోహన్ బాబు తెలిపారు. జనవరి 4న చిత్తూరు, పాకాల, తిరుపతి, రేణిగుంట మీదుగా వెళుతుందని పేర్కొన్నారు. విజయవాడకు వెళ్లి రావడానికి టికెట్ రూ.వెయ్యి మాత్రమేనని తెలిపారు. వివరాలకు ఫోన్ నంబరు 9000446640ను సంప్రదించాలని కోరారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు

సోమల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేయనున్నట్లు ఎస్‌ఐ శివశంకర్ తెలిపారు. బుధవారం బస్టాండులో వాహన తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను విధిగా ధరించి వాహనాలను నడపాలన్నారు. రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నగేశ్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కాశీవిశ్వేశ్వరస్వామికి రుద్రాభిషేకం



పుంగనూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక కోనేటి వద్ద వెలసిన శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు సుబ్రహ్మణ్యస్వామి, రామచంద్రస్వామి ధ్వజస్తంభాన్ని బుధవారం ప్రతిష్ఠించారు. ఉదయాన్నే శేషహోమం, జయాధి ప్రాయశ్చిత్త హోమం, మహాపూర్ణాహుతి, కుంభాభిషేకం, నాడీసంధానం, ప్రాణప్రతిష్ఠ, కాలభైరవ హోమాలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నేత మృతి



మునిరెడ్డి

రామకుప్పం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలం గొరివిమాకులపల్లె పంచాయతీ దేశినాయనపల్లెకు చెందిన టీడీపీ సీనియర్ నేత మొల్లుమునిరెడ్డి బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతిపై టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పత్రనారాయణాచారి, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనందరెడ్డి, నరసింహులు, మాజీ ఎంపీపీ, వైస్‌ఎంపీపీలు అంజనేయరెడ్డి, చిన్నికృష్ణ, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షుడు చలపతి, తెలుగుయువత మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విశ్వనాథ్, వెంకటాచలం, నేతలు రామ్మూర్తి, సీతాపతి, గంట్లప్పగౌడు, శ్రీనివాసులురెడ్డి, మహ్మద్‌రఫీ, జయరామిరెడ్డి, వెంకటరెడ్డి, వెంకటప్ప, రామకృష్ణప్ప, మనోహర్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

సహనశీలి వాజ్‌పేయి



చిత్తూరు సెంట్రల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సహన, స్నేహశీలి భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు అన్నారు. బుధవారం గాంధీ విగ్రహం సర్కిల్‌లో సెంట్రల్ మండల అధ్యక్షుడు షణ్ముగం ఆధ్వర్యంలో శత జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లను వితరణ చేశారు. అంతకు ముందు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గారామకృష్ణ, రామభద్ర, గోకుల్, తదితరులున్నారు.

టీడీపీ సభ్యత్వ ప్రయోజనాలు పొందండి

వెదురుకుప్పం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వం తీసుకుని బీమా ప్రయోజనాలను పొందాలని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రబాబురెడ్డి తెలిపారు. బుధవారం వెదురుకుప్పం మండలం పాతగుంటలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు లోకనాథరెడ్డి, తిమ్మరాజులు, గురుమూర్తిరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, జీవ, వెంకటాద్రి, శివ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

చిత్తూరు సిటీ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సీఎం నారా చంద్రబాబు సారథ్యంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని చిత్తూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షణాది రాష్ట్రాల ఇన్‌చార్జ్ షణ్ముగం అన్నారు. బుధవారం ఆయన రూ.లక్ష చెల్లించి లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చేతులమీదుగా టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ.. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేస్తున్నానని చెప్పారు. నేటి యువత కూడా చంద్రబాబు విజన్‌ను విశ్వసిస్తున్నారని చెప్పారు.



ఎమ్మెల్యే చేతుల మీదుగా టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకుంటున్న షణ్ముగం

ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు

వెదురుకుప్పం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వెదురుకుప్పం మండలం కొమరగుంటలోని ప్రభుత్వ భూమిలో బుధవారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. కొమరగుంట రెవెన్యూ లెక్కదాఖలు సర్వే నెంబరు-94/22 విస్తీర్ణంలో 1.93 సెంట్లు ప్రభుత్వ భూమి అని, ఇందులో ఎవరైనా ప్రవేశిస్తే శిక్షార్హులన్న బోర్డును రెవెన్యూ సిబ్బంది పెట్టారు.



హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ సిబ్బంది

వరసిద్ధుడి సేవలో న్యాయమూర్తులు

ఐరాల(కాణిపాకం), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఏపీ, ముంబై హైకోర్టుల న్యాయమూర్తులు జస్టిస్ తోటా చంద్ర ధనశేఖర్, జస్టిస్ శ్యామ్‌సి.చందక్ బుధవారం కాణిపాక వరసిద్ధుడిని వేర్వేరుగా దర్శించుకున్నారు. వీరికి ఆలయాధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ కోదండపాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



జస్టిస్ శ్యామ్‌సి.చందక్‌కి జ్ఞాపికను అందిస్తున్న ఏఈవో రవీంద్రబాబు

కాణిపాకంలో వైభవంగా హనుమాన్ చాలీసా



ఐరాల(కాణిపాకం), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాణిపాక క్షేత్రంలో బుధవారం హనుమాన్ చాలీసాను వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆస్థాన మండపంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు హనుమాన్ చాలీసా భజనలు, సంకీర్తనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చెన్నైకి చెందిన ఉదయ్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈవో పెంచలకిషోర్, ఏఈవోలు రవీంద్రబాబు, ఎస్వీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతోనే టమోటా పంటకు నష్టం



పంటను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి సంతోషికుమారి

రొంపిచెర్ల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గానుగచింత పంచాయతీ గొల్లపల్లెకు చెందిన రైతు పెద్దబ్బ టమోటా పంటను ఉద్యాన అధికారిణి సంతోషికుమారి బుధవారం పరిశీలించారు. ఈనెల 23న 'ఆంధ్రజ్యోతి'లో 'నకిలీ విత్తన నారుతో నష్టపోయిన రైతు' శీర్షికన ప్రచురితమైన వార్తకు ఆమె స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనంలో ఎలాంటి లోపం లేదని.. అకాల వర్షాలు ఎక్కువగా కురవడంతో నేలలో తేమ శాతం ఎక్కువై నష్టం జరిగిందని తెలిపారు. 1.5 ఎకరాల టమోటా సాగుకు సుమారు రూ.2 లక్షలు ఖర్చు చేశానని.. అయితే కేవలం రూ.5 వేలు రాబడి వచ్చిందని వాపోయారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

చిత్తూరు అర్బన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నగరంలో ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. టూటౌన్ సీఐ నెట్టికంఠయ్య తెలిపిన వివరాల మేరకు.. సిద్ధార్థ్ నగర్‌కు చెందిన శంకర్ నారాయణకు మతిస్థిమితం లేదు. బుధవారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, తెలిసినవారి ఇళ్లలో గాలించినా ఆచూకీ తెలియలేదు. దీంతో పోలీసులకు కుటుంబీకులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



శంకర్‌నారాయణ

బంగారమ్మ ఆలయ హుండీ లెక్కింపు



వెదురుకుప్పం, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం బంగారమ్మ ఆలయ హుండీ లెక్కింపు బుధవారం జరిగింది. హుండీ లెక్కింపులో రూ.1,30,370 ఆదాయం వచ్చింది. కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో కాలనీలు

ఇబ్బంది పడుతున్న స్థానికులు

చిత్తూరు అర్బన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు కాలనీల్లో మౌలిక సదుపాయాల్లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత వైసీపీ హయాంలో ఈకాలనీల్లో రోడ్లు, కాలువలు కూడా నిర్మించలేదు.

● రామ్‌నగర్‌కాలనీ ఎక్స్‌టెన్షన్ ప్రాంతం సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. ఇళ్ల నిర్మాణాలతో వేగంగా అభివృద్ధి చెందుతున్న కాలనీలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగా ఉన్నాయి. ఎటు చూసినా మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా లేకపోవడంతో మురుగును నివాసాల ఎదుటే చిన్నపాటి గుంతల్లో నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి. ఇక నివాసాల చుట్టూ ఉన్న ఖాళీ స్థలాల్లో ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి.. దోమల బెడద ఎక్కువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల బెడదతో రాత్రి వేళ నిద్ర కూడా పట్టడం లేదని తెలిపారు.

● మురుగానిపల్లె ఎక్స్‌టెన్షన్‌లోని శ్రీకృష్ణ కాలనీలోనూ ఇదే పరిస్థితి. ఇక్కడ రహదారి సదుపాయం లేకపోవడంతో ఎత్తు పల్లాల్లోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. వీధి దీపాలు ఉన్న సరిగ్గా వెలగడం లేదని, ఖాళీ స్థలాల్లో ఏపుగా పెరిగిన ముళ్లచెట్ల నుంచి విషపురుగులు ఇళ్లల్లోకి వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇక్కడ కూడా ఇంటి పరిసరాల్లోనే చిన్నపాటి గుంతలను తవ్వి మురుగు నిల్వ చేస్తున్నారు. ఈ మురుగు నుంచి వచ్చే దుర్గంధం భరించలేక పోతున్నామని స్థానికులు తెలిపారు. పైగా వానొచ్చిందంటే విష జ్వరాలు ప్రబలడం పరిపాటిగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ కాలనీల్లో మౌలిక వసతులను కల్పించాల్సి ఉంది.





రామ్‌నగర్‌కాలనీలో ఇంటి పక్కనే నిలిచిన మురుగు - శ్రీకృష్ణ కాలనీలో ఇళ్ల మధ్య ముళ్ల చెట్లు

మండలాలకు బీజేపీ అధ్యక్షుల నియామకం



జ్యోతిరెడ్డి (ఎస్ఆర్‌పురం) - రమాదేవి (తవణంపల్లె) - గుత్తా ఉష (పెనుమూరు) - ఆనందబాబు (జీడీనెల్లూరు) - అశోక్‌రెడ్డి (వెదురుకుప్పం)

శ్రీరంగరాజపురం/తవణంపల్లె/పెనుమూరు/గంగాధరనెల్లూరు/వెదురుకుప్పం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పలు మండలాలకు బీజేపీ అధ్యక్షులను బుధవారం నియమించారు. అలాగే మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి వేడుకల్లో భాగంగా మండల పార్టీ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్నికల అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు. మండలాల వారీగా.. ఎస్ఆర్‌పురానికి జల్లా జ్యోతిరెడ్డిని, తవణంపల్లెకు రమాదేవిని, పెనుమూరుకు గుత్తా ఉషను, జీడీనెల్లూరుకు గొడ్డిన్ల ఆనందబాబును, వెదురుకుప్పానికి బోడిరెడ్డి అశోక్‌రెడ్డిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

నగరి మున్సిపాలిటీకి హరి



నగరి: నగరి మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఎ.హరి, నగరి మండల అధ్యక్షుడిగా సతీష్, పుత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడిగా గిరి, మండల అధ్యక్షుడిగా చెన్నకేశవులు, నింద్ర మండల అధ్యక్షుడిగా రామ్‌ప్రసాద్, విజయపురం మండల అధ్యక్షుడిగా రాములు ఎన్నికయ్యారు.

సదా శివ ఆలయ కమిటీ కార్యవర్గం



వెదురుకుప్పం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం సదా శివ ఆలయ కమిటీ అధ్యక్షుడిగా కేఎం కోదండపాణిమొదలియార్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎన్.బాలసుబ్రహ్మణ్యం, ముఖ్య కార్యదర్శిగా ఎం.రాజేంద్రరెడ్డి, కోశాధికారిగా ఎం.కృష్ణస్వామిరాజు ఎన్నికయ్యారు. వీరిని స్థానికులు అభినందించారు.

సహనశీలి వాజ్‌పేయి: బీజేపీ



చిత్తూరులో దుస్తులు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

చిత్తూరు సెంట్రల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సహన, స్నేహశీలి భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు అన్నారు. బుధవారం గాంధీ విగ్రహం సర్కిల్‌లో సెంట్రల్ మండల అధ్యక్షుడు షణ్ముగం ఆధ్వర్యంలో శత జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లను వితరణ చేశారు. అంతకు ముందు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గారామకృష్ణ, రామభద్ర, గోకుల్, దేవేంద్ర, బ్రహ్మానందరెడ్డి తదితరులున్నారు.

గుడిపాల: బొమ్మసముద్రం క్రాస్‌లో జరిగిన వేడుకల్లో కేక్ కట్ చేశారు. బీజేపీ సీనియర్ జిల్లా నాయకుడు చిట్టిబాబు, మండల మాజీ అధ్యక్షుడు సోమనాథ్ గౌడ్, నాయకులు సాయిప్రతాప్, దేవరాజ్, శేఖర్, పెరుమాళ్, శివాజీ, సుభాష్, గోపి, మధు, కుమార్, స్టాలిన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: బొమ్మయ్యపల్లె పంచాయతీ కొత్తూరులో పేదలకు రొట్టెలు పంపిణీ చేశారు. ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్, బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, నాయకులు మురళి, వాసు, భాస్కర్, చిన్నబ్బ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



బంగారుపాళ్యం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కరణం సంక్షేమ సంఘ నూతన క్యాలెండర్‌ను బుధవారం మొగిలీశ్వరాలయంలో అధ్యక్షుడు భాస్కర్ పిళ్లై ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యదర్శి రవీంద్రప్రసాద్, షణ్ముగ పిళ్లై, సుబ్రమణ్యం పిళ్లై, సురేష్ బాబు, రవిచంద్ర, హరిహరప్రసాద్, శంకరన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పంచాయతీ భవనం



పెచ్చులూడిన భవనం పైకప్పు

గుడిపాల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖైదుగానిపల్లె పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకుంది. భవనం పైకప్పు పెచ్చులూడి కూలే పరిస్థితిలో ఉంది. కొన్నేళ్లుగా ఈ భవనానికి మరమ్మతులు చేయడం లేదా కొత్త భవనాన్ని నిర్మించాలని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ సమావేశమైనా చావిడిలో స్థలంలో నిర్వహించాల్సి వస్తోందని తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పంచాయతీ భవనాన్ని నిర్మించాలని మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు కేశవులు నాయుడు, గ్రామస్థులు కోరుతున్నారు.

సంక్షిప్తంగా..

టీడీపీ సభ్యత్వ ప్రయోజనాలు పొందండి



వెదురుకుప్పం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వం తీసుకుని బీమా ప్రయోజనాలను పొందాలని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రబాబురెడ్డి తెలిపారు. బుధవారం వెదురుకుప్పం మండలం పాత గుంటలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు లోకనాథరెడ్డి, తిమ్మరాజులు, గురుమూర్తిరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, జీవ, వెంకటాద్రి, శివ పాల్గొన్నారు.

పీఈఎస్‌లో ఉచిత వైద్య శిబిరం

కుప్పం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పీఈఎస్ ఆసుపత్రిలో ఈనెల 31వ తేదీవరకు ఉచిత వైద్య శిబిరం కొనసాగనున్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్య తెలిపారు. సాధారణ వైద్యం, చిన్నపిల్లల సమస్యలు, జనరల్ సర్జరీ, ఎముకలు, కీళ్ళ, ప్రసూతి, స్త్రీ గర్భకోశ విభాగాలలో వివిధ వ్యాధుల చికిత్స కోసం అడ్మిట్ అయిన వారికి మూత్ర పరీక్షలు, ఎక్స్‌రే, స్కానింగ్, షుగర్ పరీక్ష, డెలివరీ ఛార్జీలు, అన్ని ఆపరేషన్ ఛార్జీలు ఉచితంగా చేస్తామని పేర్కొన్నారు. సంబంధిత విభాగాల వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

చౌడేశ్వరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

రామకుప్పం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలం కంబాలదేవులపల్లెలోని సప్తమాతృక సమేత చౌడేశ్వరమ్మ ఆలయంలో మార్గశిర మాసాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ పురోహితులు హరినాథ్ అమ్మవార్లకు పంచామృతాభిషేకాలు నిర్వహించి విశేష అలంకరణలు చేశారు. భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

27న జాబ్‌మేళా

పలమనేరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 27న శుక్రవారం నిరుద్యోగ యువతీ యువకుల కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశులు తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, సీడాప్, డీఆర్‌డీఏ సంయుక్తంగా ఈజాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. టాటా క్యాపిటల్ లిమిటెడ్, మెడ్‌ప్లస్, సుగుణాఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర సంస్థలు పాల్గొంటాయన్నారు. పదో తరగతి, ఇంటర్, ట్రిపుల్‌ఐ, డిగ్రీ ఫెయిల్, పాస్, డెయిరీ టెక్నాలజీ చదివిన 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనవచ్చన్నారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

హైందవ శంఖారావానికి ప్రత్యేక రైలు

సోమల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జనవరి 5న విజయవాడలో జరగనున్న హైందవ శంఖారావం సభకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినట్లు పుంగనూరు బీజేపీ కన్వీనర్ మదన్ మోహన్ బాబు తెలిపారు. జనవరి 4న చిత్తూరు, పాకాల, తిరుపతి, రేణిగుంట మీదుగా వెళుతుందని పేర్కొన్నారు. విజయవాడకు వెళ్లి రావడానికి టికెట్ రూ.వెయ్యి మాత్రమేనని తెలిపారు. వివరాలకు ఫోన్ నంబరు 9000446640ను సంప్రదించాలని కోరారు.

పురుగుల మందు తాగిన వృద్ధుడి మృతి

సోమల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సోమల మండలం నెల్లిమంద పంచాయతీ గొల్లపల్లెకు చెందిన చిన్నగంగయ్య పురుగుల మందు తాగి బుధవారం మృతి చెందినట్లు సోమల ఎస్ఐ శివశంకర్ తెలిపారు. చిన్నగంగయ్య ఈనెల 21న అనారోగ్య సమస్యలతో ఇంట్లోనే పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గుర్తించి పీలేరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మందుబాబులకు నిలయంగా పాత కలెక్టరేట్ ఆవరణ

చిత్తూరు కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): గిరింపేట పాత కలెక్టరేట్ కార్యాలయం ఆవరణం మందు బాబులకు నిలయంగా మారింది. 1910 నుంచి 2008 వరకు పాత కలెక్టరేట్ కార్యాలయం ఒక వెలుగు వెలిగింది. 2008లో కొత్త కలెక్టరేట్ నిర్మాణం పూర్తి కాగానే దాని ఆలన పాలన కరవై చివరకు తాగుబోతులకు నిలయంగా మారింది. ప్రస్తుతం పాత కలెక్టర్ కార్యాలయంలో ఎన్‌సీసీ, డీవైఈవో, చుడా తదితర శాఖలున్నా వారు పట్టించుకోకపోవడంతో మందుబాబుల ఆగడాలు రోజురోజుకు ఎక్కువైపోతున్నాయి. దీనిపై పరిసర ప్రాంతాల ప్రజలు.. కలెక్టరుకు ఫిర్యాదు చేసినా పరిస్థితిలో మార్పురాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పాత కలెక్టరేట్ ఆవరణలో ఖాళీ మద్యం, నీళ్ల బాటిళ్లు

కరుణామయుడు ఏసుక్రీస్తు

క్రిస్మస్ వేడుకల్లో మేయర్ అముద









టౌన్ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో మేయర్ అముద - క్యాథలిక్ చర్చిలో మాట్లాడుతున్న సీఆర్ రాజన్ - గిరింపేట సత్యసాయి సంస్థాన్‌లో వేడుకలు

చిత్తూరు కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కరుణామయుడు ఏసుక్రీస్తు అని మేయర్ అముద అన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా టౌన్ చర్చిలో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. పలమనేరు రోడ్డు క్యాథలిక్ చర్చిలోనూ వేడుకలు జరిగాయి. చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్ హాజరయ్యారు. ఇండియన్ స్కూల్ జాయ్, త్రిమూర్తి తదితరులు పాల్గొన్నారు. గిరింపేట షెకీనా చర్చిలో రెవరెండ్ జోబ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. గిరింపేట సత్యసాయి సంస్థాన్‌లో సత్యసాయి బాల వికాస్ విద్యార్థులు వేడుకలు నిర్వహించారు.

తవణంపల్లె: అరగొండ, మత్యం, వీర్లగుడిపల్లె, తడకర, చెర్లోపల్లె, మారెడుపల్లె, పొన్నేడుపల్లె, తవణంపల్లె, కాణిపాకంక్రాస్, ఈచనేరి తదితర గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

గంగాధరనెల్లూరు: చర్చిలో రెవరెండ్ జె.సురేష్ ఏసుక్రీస్తు బోధనలు తెలియజేశారు. చిన్నారుల శాంతాక్లాజ్ వేషధారణ అలరించింది. స్థలబోధకుల కోసం కొత్తగా నిర్మించిన కార్యాలయాన్ని సభామణి గుణశేఖర్ ఆధ్వర్యంలో దళితవాడ పెద్దలు రామచంద్రన్, సుబ్రమణ్యం, సతీష్, దుర్వాసులు ప్రారంభించారు.

పూతలపట్టు: పి.కొత్తకోట, రంగంపేట క్రాస్ రోడ్డు, నాగిరెడ్డిపల్లె, అనంతాపురం, పూతలపట్టు చర్చిల్లో ప్రార్థనలు జరిగాయి. పాస్టర్లు పీడీ భాస్కర్, ధనశేఖర్, సత్యబాబు,హరి పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: తగ్గువారిపల్లె కార్నర్ స్టోన్ చర్చిలో ముంగరమడుగుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు యోహాన్.. పేదలకు దుస్తులను వితరణ చేశారు. ముంగరమడుగు చర్చిలో డాక్టర్ గోవిందయ్య, రాజశేఖర్‌లు.. పేద మహిళలకు చీరలు అందజేశారు. మాధవనగర్ చర్చి పాస్టర్లు యోహాన్, కిరణ్‌లు దుస్తులు పంపిణీ చేశారు. పాస్టర్లు శ్యామ్, మేరీ జాన్, దివ్య పాల్గొన్నారు.

వెదురుకుప్పం: కార్వేటినగరం బెతెల్ షారున్ చర్చిలో మాల కార్పొరేషన్ మెంబరు డాక్టర్ యుగంధర్ పొన్న హాజరయ్యారు. వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

నగరి: నగరి బస్టాండులో అంబేడ్కర్ విగ్రహం వద్ద 100 మంది క్రైస్తవులతో కలిసి బోధకులు కేక్ కట్ చేశారు. జైభీమ్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రన్, నాగూర్, మున్సిపల్ మాజీ చైర్మన్ బాబు తదితరులు కేక్ కట్ చేశారు.

విజయపురం: పన్నూరు సీఎస్ఐ చర్చిలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మాధవరం, విజయపురం, బూచివానత్తం, ఎల్లసముద్రం, మంగళం, జీఎంపురం, ఇళ్ళత్తూరు, ఆలపాకం, కళియంబాకం గ్రామాల చర్చిల్లో ప్రార్థనలు చేశారు.

ఐరాల: మండలంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐరాలలోని సియోన్ ప్రార్థనా మందిరంలో పాస్టర్ రాజారెడ్డి, కపిల్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

పాలసముద్రం: దీనబంధుపురం, వెంగలరాజుకుప్పం, వీర్లగుడి,బాలకృష్ణాపురం, పాలసముద్రం, శ్రీకావేరిరాజుపురం, సింహరాజుపురం, బలిజకండ్రిగ, తిరుమలరాజుపురం గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని ఒక్కో చర్చికి టీడీపీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి భీమనేని చిట్టిబాబునాయుడు.. ఐదు కిలోల కేక్‌లను పంపిణీ చేశారు.

చిన్నంపల్లెలో ఎమ్మెల్యే మురళీమోహన్



యాదమరి: కోణాపల్లె, మాధవరం, చిన్నంపల్లె, కీనాటంపల్లె, పేరకూరు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చిన్నంపల్లెలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మురళీమోహన్ పాల్గొన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు మురార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబీ, నాయకులు హేమగిరి, మురుగేశన్, జార్జి, రవి మొదలి, కుమార్ పాల్గొన్నారు.

రాసనపల్లెలో ఎమ్మెల్యే జగన్మోహన్



గుడిపాల: రాసనపల్లె దళితవాడలోని చిత్తూరు పార్లమెంటు ఎస్సీ సెల్ టీడీపీ అధ్యక్షుడు పీటర్ నివాసంలో జరిగిన వేడుకల్లో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పాల్గొన్నారు. కిలారిపల్లె న్యూకాలనీలోని చర్చిలో జీజేఎన్ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు చెన్నకేశవులు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాస్టర్ల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్, నాయకులు అరుణ్, రవి నాయుడు, మురళీనాయుడు, బాలసుబ్రహ్మణ్యం యాదవ్, నీరజాక్షులు నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.